ప్రతిక్షణం శీలపరీక్ష. అనుక్షణం అగ్నిపరీక్ష. తానేమిటో నిరూపించుకోవాల్సిన అవసరం తనకు లేదు.
కానీ, కేసీఆర్ నిరూపించుకున్నాడు. తెలంగాణ ఆకాంక్షను చాటిచెప్పడం కోసం పదే పదే నిరూపించుకున్నాడు.
ఉద్యమ బడబానలం ఉప్పెనలా ఎగిసిపడుతుందని హెచ్చరించడానికి అదేపనిగా నిరూపించుకున్నాడు.
ఈ పోరాటంలో.. ఆయన తనను తాను పణంగా పెట్టుకున్న ప్రతిసారీ..
తల్లి తెలంగాణ తల్లడిల్లింది. తనను తాను నిరూపించుకున్న ప్రతిసారీ.. గర్వంతో ఉప్పొంగిపోయింది.



# ద లీడర్

కవర్ స్టోరీ

ఎదురీతలు ఆయనకు కొత్తకాదు. సంకల్పమే ఆయన అస్త్రం. సాహసమే ఆయన శస్త్రం.
ఎగుడుదిగుడు దారిలో పయనం సాగించి.. ఒడుపుగా విజయం సాధించి..
తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన 'ద లీడర్' కేసీఆర్ ఇప్పుడు ఏడుపదుల యువకుడు. సప్తతిలోనూ రాష్ట్ర నిర్మాణం కోసం స్థపతిలా శ్రమిస్తున్న కేసీఆర్ వ్యక్తిత్వం మహోన్నతం. వక్తృత్వం సమ్మోహనం. ఆలోచన సమగ్రం. ఆచరణ విలక్షణం. నిర్ణయం సంచలనం. సామర్థ్యం అచంచలం. ఇలా ఎన్నో పార్శ్వాలను తనలో ఇముడ్చుకున్న విశిష్ట నాయకుడి జీవన చిత్రం అందరికీ ఆదర్శం..